www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
గురువారం 20.02.2025

- నీటివాటాలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నది
- కృష్ణా జలాలు ఏపీ తరలించుకుపోతున్నది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతుంది
- 8 మంది కాంగ్రెస్ ఎంపీలున్నా ప్రయోజనం లేదు
- తెలంగాణకు జరుగుతున్న నష్టం ప్రజలకు అర్థమవుతున్నది
- ప్రజలను జాగృతం చేసి రాష్ట్రానికి రక్షణగా ఉంటాం
- ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభ

# వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తాం



## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



### భారత స్వాతంత్ర్య స్ఫూర్తి
# ఛత్రపతి శివాజీ
## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

కలంజ్యోతి, నిర్మల్ : మొఘల్ పాలకులను గడగడలాడించి, భారత ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన పాలకుడు ఛత్రపతి శివాజీ అని బీజేఎల్పీ నేత ఏలేటి మ హేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు పట్టణంలోని మంజులాపూర్, నిర్మల్ రూరల్ మండలం నీలాయి పేట్ లలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ పట్టణంలో శివాజీ విగ్రహానికి ఏలేటి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మ హేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడి 17 సంవత్సరాల పిన్న వయసులోనే మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన శివాజీ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశం కోసం, ధర్మం కోసం తన చివరి ఊపిరి వరకు పోరాడిన శివాజీ మహారాజు ను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం వచ్చిన శివాజీ కుమారుడు శ్రీ శంభాజి మహారాజు పోరాట పటిమ కూడా గొప్పదని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయణగౌడ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, నాయకులు మాజీ కౌన్సిలర్లు చిన్నయ్య, బీట్లింగ్ నవీన్, సాదం అరవింద్, నరేందర్, శంకర్ పతి, తో పాటు పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



5లో

# ఇసుక రవాణాపై విస్తృతంగా తనిఖీ
జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్

# నరేందర్‌రెడ్డి గెలుపుకోసం కృషిచేయాలి
## నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి




కలంజ్యోతి, నిర్మల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్మల్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని తెలిపారు. ఏడాదిలో 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, మాజీ జడ్పిటిసి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి, దేవరకోట ఆలయ కమిటీ చైర్మన్ కొండా శ్రీనివాస్, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గంగోని భూరాజ్, మాజీ మునిసిపల్ చైర్మన్లు గండ్రత్ ఈశ్వర్, అప్పాల గణేష్ పాల్గొన్నారు.



### బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా

# రాథోడ్ రితీష్

**కలంజ్యోతి, నిర్మల్ :** భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా మాజీ ఎంపీ దివంగత రమేష్ రాథోడ్ కుమారుడు రాథోడ్ రితీష్ ను నియమిస్తూ పార్టీ కమిటా బుధవారం ప్రకటించింది. రమేష్ రాథోడ్ తనయుడిగా, యువనేతగా రాథోడ్ రితీష్ గుర్తింపు తెచ్చుకున్నారు. 1985లో జన్మించిన రితీష్ హైదరాబాద్ లో బీటెక్ పూర్తి చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్నకుటుంబం కావడంతోరాజకీయ వారసుడిగా 2014లోతెలుగుదేశం పార్టీ తరపున ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుండి పోటీ చేశారు. అప్పటినుండి తండ్రి వెన్నంటి నడుస్తూ ప్రజా సేవలో పాల్గొంటున్నారు. 2020లో తన తండ్రితో పాటు రాథోడ్ రితీష్ బీజేపీలో చేరారరు. అనతి కాలంలో బీజేపీ రాష్ట్ర నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర ఎస్టీ మోర్చా నాయకులుగా పార్టీ కార్యక్రమాలు కొనసాగించారు. కర్నాటక, మునుగోడు, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ కీలక భాద్యతలు అప్పజెప్పడంతో రాథోడ్ రితీష్ ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషించి పార్టీ రాష్ట్ర నాయకత్వం దృష్టిలో మంచి పేరు తెచ్చుకున్నారు. మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మరణం తర్వాత బీజేపీ ఖానాపూర్ అసెంబ్లీ ఇన్చార్జి గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ రితీష్ ను నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రాథోడ్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తాం

### మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

**కలంజ్యోతి, హైదరాబాద్:** తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌ఛార్జ్ గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్ఠత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు. తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాల పాలు కాకుండా, గత దోపిడీ వలసవాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పటిష్ట నిర్మాణం చేసి అటు పార్టీ విజయాన్ని.. ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం సమాంతరంగా పని చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు అధినేత దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ అన్నారు. గత గాయాల నుంచి కోలుకున్న రాష్ట్రాన్ని మళ్లీ అదే స్థితికి కాంగ్రెస్ నేతలు తీసుకువెళుతున్నారని.. మరోసారి దోపిడీ, వలసవాదుల బారినపడకుండా తెలంగాణను కాపాడాలన్నారు. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్న కేసీఆర్.. సీఎంపై ప్రజల్లో ఇంతలా వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుందని.. మనం ఏటా ఆదాయం పెంచుకుంటూ వెళ్లామన్నారు.



### కంటి వెలుగు శిబిరానికి

# విశేష స్పందన

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండల కేంద్రంలో శంకర కంటి హాస్పిటల్ ప్రగతి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. చెన్నారావుపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి 126 మంది కంటి సమస్య ఉన్న వాళ్లు హాజరకు కాగా.. 62 మంది కంటి ఆపరేషన్ అవసరమని హాస్పిటల్ యాజమాన్యం గుర్తించింది. హైదరాబాద్ లోని శంకర కంటి హాస్పిటల్ కి తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేపించనున్నట్లు పేర్కొంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ సరోజ, స్థానిక పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, ప్రగతి సేవ సమితి ప్రోగ్రాం మేనేజర్ రామ్మూర్తి, నర్సంపేట కోఆర్డినేటర్ శివ, నెక్కొండ కోఆర్డినేటర్ కొమ్మాలు, ప్రగతి సేవ సమితి రీజినల్ కోఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, ఫైనాన్స్ మేనేజర్ బరిగల రాజకుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా సహస్ర కలశాభిషేకం

**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రం లోని శ్రీ లక్ష్మీ గణపతి మందిర 24వ వార్షి కోత్సవం సందర్భంగా బుధవారం. మూలమూర్తి శ్రీలక్ష్మీ గణపతి స్వామివారికి సహస్ర కలశా భిషేకం, పలు పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, స్వామివారి పూజా క్రతులను శ్రీమా న్ నంబి వేణుగోపాల చారి కౌశిక, వేద పండితుల తిగుళ్ళ విశ్వనాథ శర్మ, ఆలయ అర్చకులు శంకర్ శర్మ లు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. విశేష సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని గణనాథునికి అభిషేకాలను తిలకించి నేర్తానంద భరితులయ్యారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అన్నప్రసాదాన్ని ఇతర చేశారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు కోటగిరి శ్రవణ్ కుమార్, కన్వీనర్ జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతీరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిఆర్ దేశాయ్, కోటగిరి రవీందర్, జక్కుల శ్రీనివాస్, తౌటు రామచంద్రం భక్తులు పాల్గొన్నారు.





# సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలకు స్థల సేకరణ

## ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య



**కలంజ్యోతి, నిర్మల్ :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సమీకృత గురుకుల పాఠశాలలకు అవసరమైన స్థలాల సేకరణ త్వరితగతిన పూర్తిచేయాలని సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. సమీకృత గురుకుల పాఠశాల (యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్) స్థల సేకరణపై సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణా ఆదిత్య బుధవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఆదిలాబాద్ కలెక్టరేట్ కు చేరుకున్న కమిషనర్ కు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ లు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా నిర్మించతలపెట్టిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం స్థల సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆనంతరం ఆదిలాబాద్ గ్రామీణ మండలం నిషాన్ ఘాట్ లో స్థలాన్ని కలెక్టర్లు, రెవెన్యూ అధికారుల తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో ఈ ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ సమీపంలో అనువైన స్థలాన్ని గుర్తించామని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు, రెవెన్యూ, ఇంటర్మీడియట్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కేపీని కలిసిన షిరిడి హిల్స్ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలిచిన సంధర్భంగా అధ్యక్షుడు బండ మహేందర్, క్యాషియర్ కే వినోద్ యాదవ్ స్థానిక కార్పొరేటర్ కే జగన్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు రుద్ర అశోక్, శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయ మాజీ ఛైర్మన్ వేణు గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బస్తీ వాసులు నగేష్ , పోచయ్య, స్వామిదాస్, గోపాల్, విజయ్, విష్ణు, అనిల్, రాజు, బాబునాయక్, వీరారెడ్డి, లక్ష్మారెడ్డి, సుందర్, కిశోర్, సాయి, జీవన్, నరేందర్ బండ, భాస్కర్, పవన్, రామకృష్ణ పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ కరెంటుతో ఇబ్బందులు



**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని బైపాస్ పారిశ్రామిక వ్యక్తులతో పాటు గృహనివాసులులో లో వోల్టేజ్ కరెంటు వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంతటి శ్రీకాంత్ తో పాటు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సెస్ అధికారులకు సమస్యను చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు, స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.



## వంగర గురుకులంలో కలెక్టర్ బస



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థినులకు స్వీయ రక్షణకు సంబంధించి కరాటే, తదితర మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీ ణ్య అన్నారు. మండలంలోని వంగర గురుకులంలో హాస్టల్ నిద్ర కార్య క్రమంలో భాగంగా మంగళవారం రాత్రి బస చేశారు. విద్యార్థినుల దైనందిన కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారాన్ని తీసుకున్నారు. విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, ప్రిన్సిపాల్ అఫ్రీన్ సుల్తానా, అధ్యాప కులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవానిశంభులింగేశ్వర స్వామి మహోత్సవానికి రూ.లక్ష విరాళం

**కలంజ్యోతి, రుద్రంగి :** మహా శివరాత్రి పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని శ్రీభవాని శంభులింగేశ్వర స్వామి జాతరతో పాటు ఈ నెల 27న అన్నదానం కార్యక్రమనికి మానాల గ్రామానికి చెందిన యశోజీ రాజేశ్వర్ స్రవంతి దంపతులు వారి కుమారుడు శ్రీశారన్, కూతురు వేధన్షిక జాతర మహోత్సవానికి రూ.లక్ష ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు యసోజీ రాజేశ్వర్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.





## మండలంలో మాల్దీవుల బృందం పర్యటన

### ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించిన బృందం

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మాల్దీవుల బృందం మండలంలోని సంఘాలలో పర్యటించి సంఘాల అభివృద్ధిపై వివరాలు తెలుసుకున్నారు. గత రెండు రోజులుగా మాల్దీవుల బృందం మండలంలోని మహిళలతో నిర్వహిస్తున్న ముల్కనూర్ మహిళా స్వకృషి డైయిరీ, ముల్కనూర్ గ్రామపంచాయతీ, ఐకేపీ సంఘా లను, ముల్కనూర్ సహకార సంస్థలను పరిశీలించి అవగాహన కల్పించు కున్నారు. ఈ సంఘాల అభివృద్ధిపై అధికారులు వారికి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మాల్దీవుల ప్రజాప్రతినిధుల బృందం ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘ కార్యకలాపాలను వారికి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో మాల్దీవుల ట్రైనర్ హుస్సేన్ వాది, అడ్మిన్ ఆఫీసర్ ఈమా, ఎన్ఐఆర్డీ కో ఆర్డినేటర్ అరుణ్ రాజ్ పాల్గొన్నారు.



## భారత స్వాతంత్ర్య స్ఫూర్తి ఛత్రపతి శివాజీ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మండలం కేంద్రం బస్టాండ్ ఆవరణలో జయంతి ఉత్సవం విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఇల్లంతకుంట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు ఎగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ యువత ఛత్రపతి శివాజీ ఆశయాలను మెలకువలను పాటిస్తు హిందూ ధర్మ పరిరక్షణకు ముందుకు రావాలని కోరుతూ అందరికి శివాజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో భజరంగ్ దళ్ మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, జిల్లా పర్యావరణ సంయోజక్ బత్తిని అంజన్న, మహేష్, కిషన్, నాగరాజు,మ్ రాజు, గడ్డం రవీందర్ రెడ్డి, నారెడ్డి కిషోర్, సంతు, మ్యాకల మల్లేశం, దుద్దెడ రాజు, వంశీ, శ్రీహరి, శ్రీను, ఆంజనేయులు, జగన్, సాయిరాం, మహేందర్, హరీష్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**కలంజ్యోతి, రుద్రంగి :** ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని బీజేపీ నాయకులు తుమ్ రమేష్, బత్తిని సురేష్ అన్నారు. రుద్రంగి మండలం మానాల గ్రామంలో బుధవారం శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ కొరకు వారు చేసినటువంటి పోరాటం, వారు చూపినటువంటి తెగువ నేటి యువత ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడివలే దేశం కోసం రక్షణ కావచంలా ఉండాలని మన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడేటువంటి బాధ్యత నేటి యువతపై ఉందనన్నారు. కార్యక్రమంలో అల్లూరి గోవర్ధన్, తుమ్ గంగాధర్, యశోజి రాజేష్, నిలం రవి, మేరా వినయ్, పాల గణేష్, ముడారపు అజయ్, సిరవేని వినయ్, తేజ, అల్లూరి శ్రీవర్ధన్, నీలం గణేష్, అల్లూరి రాము గ్రామ యువకులు పాల్గొన్నారు.



# శివాజీ మహారాజ్ సేవలు ఎనలేనివి

## మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**కలంజ్యోతి, జగిత్యాల :** హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని, తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని, తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శివాజీ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని 36 వ వార్డులో శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల సంతోష్ , వీరభత్తిని అనిల్, పిసక నరేందర్ సుంకం సాయి, కొట్టూరి నిఖిల్, చెట్పల్లి పూర్ణచందర్, బవో ల్లాల శివ, వోల్లాల వినయ్, కట్ట శ్రీరామ్, హరి కార్తీక్, కూకటి మల్లేశం, ఏనుగుర్తి రాజ్కుమార్, గంగిపల్లి సంతోష్, ఉప్పుల వెంకటరమణ, నాయకులు , ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.





### శివాజీ విగ్రహ ఆవిష్కరణ

శివాజీ దేశకీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన ధీరుడు ఛత్రపతి శివాజీ మహరాజు అని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరవింద్ నగర్ లో రామ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన రామ్ సేన యూత్ సభ్యులను కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి మాజీ చైర్ పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్, మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్యప్రవీణ్, మాజీ కౌన్సిలర్ ప్రేమలతసత్యం, వీరబత్తిని శ్రీనివాస్పద్మజ, రామ్ యువసేన సభ్యులు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### నర్సంపేటలో..

**కలంజ్యోతి, నర్సంపేట :** నర్సంపేట పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, చత్రపతి శివాజీ యువదళ్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి క్షీరాభిషేకం నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట ఉపాధ్యక్షులు రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మ, జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ భాషబోయిన వెంకటేష్, నర్సంపేట విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, భజరంగ్ దళ్ చరణ్, ప్రేమ్, శివ, గణేష్, ఏబీవీపీ కార్యకర్తలు ప్రణయ్, ప్రదీప్,రాకేష్, ఛత్రపతి శివాజీ యువదళ్ కార్యకర్తలు దుర్గ, సాయి, ప్రవీణ్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాపై విస్కృతంగా తనిఖీ

## జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం రోజున ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట, అరెపెల్లి గ్రామాల్లోని శివారులోని గోదావరి నది ఇసుక రీచ్ వాగులను జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న దమ్మన్నపేట గ్రామ శివారులోని గోదావరి నదిలో స్వయంగా పోలీస్ బృందాలు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులు కలిసి తనిఖీ చేశారు. గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడుతో ఉన్న వాహనాలను స్వయంగా పట్టుకున్నారు. వెంటనే ట్రాక్టర్ పై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని పట్టుకొని వారి నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజు ఇసుక రవాణా చేస్తున్నారా? ఇసుక ఎక్కడికి తరలిస్తున్నారని వివరాలు ఆరా తీశారు. ఇసుక రీచ్ ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో రాత్రి వేళల్లో విస్తృతంగా తనిఖీలో చేపట్టాలన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట, తహసీల్దార్, మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి



**కలంజ్యోతి, నెక్కొండ :** నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన చాగంటి మురళి వెంకటమ్మ దంపతుల కుమారుడు రాజేష్, ప్రత్యూష, వివాహానికి హాజరై వధూవరులను పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓ బి సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్ రెడ్డి, మెరుగు విజయ్, మహిపాల్ రెడ్డి, రమేష్, రావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలి

## పీవీ మనోహర్ రావు

### శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాభవుతున్న వంగర కైలాస కల్యాణి క్షేత్రం



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలనీ పీవీ మనోహర్ రావు అన్నారు. దైనందిన జీవితంలో ఎన్నో వ్యాపకాలతో సతమతవున్న ప్రజలకు ఉపశమనాన్ని కలిగించే అంశం ఆధ్యాత్మిక చింతన అని మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు సోదరుడు వంగర గ్రామ కైలాస కల్యాణి క్షేత్రం శాశ్వత చైర్మన్ మనోహర్ రావు అభిప్రాయపడ్డారు. వంగర కైలాస కళ్యాణి క్షేత్రంలో మంగళవారం రాత్రి గ్రామ పెద్దలు పాల్గొన్న సమావేశంలో ఆలయ పరిస్థితులపై చర్చించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం స్థానిక దేవాలయాల సందర్శన వల్ల ఆధ్యాత్మిక చింతన కలుగుతుందన్నారు. అన్ని కులాలకు చెందిన పెద్దలతో రాజకీయాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని దేవాలయ ప్రాశస్త్యం నలుదిశలా వ్యాప్తి చేయాలని మనోహర్ రావు కోరారు.శివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. గతేడాదిన్నరగా సుమారు రూ.3.50 లక్షల సొంత వనరులను దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దేవాలయ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తామని గ్రామస్థులు మనోహర్ రావు కి హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్.వెంకటరెడ్డి, రమేశ్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చెప్యాలా రాంచంద్రారెడ్డి, మారెం సతీష్, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, మొండయ్య, చంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డికి అవకాశం కల్పించాలి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్య వేత్త నరేందర్ రెడ్డికి అవకాశం కల్పించాలని జగిత్యాల జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. దశబ్ద కాలాల నుండి మనందరం ఈ జగిత్యాల వాసులం అందరం కలిసి ఉన్నమని, తన ప్రజా జీవితం నాలుగు దశాబ్దాలు ఆనాటి నుండి ఈనాటి వరకు మన అందరం కూడా వివిధ దశలలో ప్రజాసంక్షేమం కోసం పనిచేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచినప్పటికీ ఆనాటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక రాజకీయాలకు అతీతంగా కొనసాగిందన్నారు. మొదటి కౌంటింగ్ లోనే గెలుపొందానని గుర్తుచేశారు. ఆ స్థానాన్ని భర్తీ చేసే అభ్యర్థి విద్య వేత్త నరేందర్ రెడ్డి అయితేనే న్యాయం జరుగుతుందన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, విశాంత ఉద్యోగులు పాల్గొన్నారు.



# నేరం చేసిన వారు చట్టం నుండి తప్పించుకోలేరు

## జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

### పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

**కలంజ్యోతి, జగిత్యాల :** మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి న్యాయమూర్తి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మల్యాల పీఎస్ పరిధిలోని మానసిక వికలాంగురాలైన బాలికపై చెట్పల్లి నారాయణ అలియాస్ టోపీ నారాయణ లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ కేసులో విచారణ ఆఫీసర్ గా వ్యవహరించిన సీఐ రమణమూర్తి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకు ఆధారాలు సమర్పించారు. ఈ కేసులో సాక్షాదారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.1000 జరిమానా, బాధిత కుటుంబానికి రూ.2లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ నేరం చేసిన వారెవరు చట్టం నుండి శిక్షణ నుండి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. నిందితుడికి శిక్ష పడడంలో కీలకంగా వ్యవహరించిన పీపీ రామకృష్ణారావు, సీఐ రమణమూర్తి, ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ సాగర్, కానిస్టేబుల్స్ రాజు, కిరణ్ కుమార్ ను ఎస్పీ అభినందించారు.